స్టేజిలో బస్సు ఆగింది. చాలామందితో పాటు మాస్టారూ బస్సు దిగారు.

బస్సు స్టాపులోనే తెలిసిన వాళ్ళ ఇంట్లో ఉంచిన సైకిలు తీసుకుని తన స్కూలున్న 'తండా' వైపు పరుగుతీయించారు.

ఇరవై నిముషాల్లో తండా, మరో రెండు నిముషాల్లో స్కూలుని చేరుకున్నారు.

అప్పటికే టైము పదకొండు. రోజూ కాస్త అటూ ఇటూగా ఇదే టైము అతని టైము.

అప్పటికి, స్కూలులో పిల్లలు చాలామందే వచ్చారు. పనుల్లోకి పోయే కూలీ జనం... పిల్లల్ని స్కూలు దగ్గర వదిలి మరీ వెళ్తారు. వాళ్ళకు కావలాదారుడు మాస్టారే అన్నట్లు. అందుకే ఆరోజు మరీ కళకళలాడుతుంది.

గుడిసె స్కూలు... ఒకటే గది. మూడు తరగతులు.

పిల్లల్ని ఎవరి స్థానాల్లో వాళ్ళని కూర్చో పెట్టలేక అవస్థ పడుతున్నాడు స్వీపరు యాదగిరి. అతడే స్వీపరు-కమ్-అటెండరు ఆ స్కూలుకి.

"కూసోరి... కూసోరి, సార్ వచ్చిండు", అంటూ, సైకిలు దిగుతున్న మాస్టార్ని 'అదిగో పులి' అన్నట్లు చూపించి భయపెట్టాడు. వాళ్ళ అల్లరిలో కాస్త మార్పు వచ్చింది.

పెద్దపెట్టున అరుపులు, కేకలు ఆగిపోయినయ్. వాళ్ళ మామూలు పంథాలోనే సాగిస్తున్నారు.

మాస్టారు సైకిలును గోడవార చూరు క్రింద పెట్టి, కనుచూపు మేర... పరిశీలనగా చూసి అటుగా వస్తున్న వాళ్లు ఎవరూ లేక పోవడం తృప్తిగా క్లాసులోనికి అడుగు పెట్టారు.

"ఉష్... ఉష్!" అనుకుంటూ జేబురుమాలుతో గాలి విసురుకుంటూ సైకిలు తొక్కుతూ వచ్చినందుకు కలిగే ఆయాసంతో రొప్పుతుంటూ కుర్చీలో కూలబడ్డారు.

# ఓ జీతం రోజు

అప్పటి వరకూ గంతులు వేసే వాళ్ళు కాస్తా... వాళ్ళ వాళ్ళ జాగాల్లో సర్దుకు కూర్చున్నారు. భక్తితో పుస్తకాల సంచులు ఒళ్ళో పెట్టుకుని భయంతో నోటి మీద వేళ్ళేసుకున్నారు.

భయం... భక్తి లేనిదే చదువు రాదు మరి. సూదిపడ్డా వినబడేంత నిశ్శబ్దం. కళ్ళు లేని వాళ్ళు అసలక్కడ మనుషులున్నారా! అని అనుకునేంత నిశ్శబ్దం.

అలాంటి నిశ్శబ్దాన్ని... భగ్నం చేస్తూ మాస్టారు అడిగారు-

"ఏరా యాద్గిరి! పిల్లకాయలు అందరు వచ్చినట్లేనా! ఇంకా ఎవ్వరైనా రావాలా?" అని అపుడే పాఠం ప్రారంభించేవాడిలా.

"ఆ సాలామందే వచ్చిండ్రు సారూ!" అంటూ "తమరి కియ్యాల లేటు అయ్యినట్లుంది, సాలోచనగా అడిగాడు వినయం ఉట్టిపడేలా.

అప్పటికే అతడు చాలా సేపటి నుంచే మాస్టారి కోసం ఎదురు చూస్తున్నాడు మరి.

"ఆ. బస్సు లేటయ్యింది రా!" అన్నారు. ఆలశ్యానికి తనదేం బాధ్యత కానట్లు.

"అందరికీ ఆ కొండెన్సు వెయ్యి... నేనలా మా పొలంకాడికి పొయ్యొస్త" కుర్చీలోంచి లేస్తూ అన్నాడు మాస్టారు.

మాస్టారు లేవడం చూసి... కాస్త కంగారుగా "నాకింటికాడ పనుంది సారూ! నేటొత... మీకోసమే సూస్తున్న... అయ్యాల నంది" అన్నాడు మరింత వినయంగా.

'అడిగిన జీతం బియ్యాని మిడిమేలపు దొరలాగ

"పనులు లేనిది ఎవడికిరా! నాకు మాత్రం లేదూ! ఇద్దరం పోతే ఎలాగ! ఎవ్వరైనా ఇన్స్పెక్షన్‌కి వస్తే ఏమిటి?... స్వీపరు ఉండడంలేదని చెప్పమంటావా?" సైకిలెక్కుతూ బెదిరించాడు మాస్టారు.

ఆ తండాకు దగ్గరలోనే ఉన్న గ్రామంలో అతడి అత్తవారిచ్చిన పొలం. ఆ కారణంగానే అటు పొలం, ఇటు ఉద్యోగం చూసుకోవచ్చునే నెపంతో... ఈ తండాకు కావాలని ట్రాన్స్‌ఫర్


# బావా నాకూ నేర్పించవా?


"బావా నాకూ నేర్పించవా?" అంది రమ, బావ రాజుతో.

ఈ మాట ఇప్పటికి రమ, రాజుతో ఎన్నిసార్లు అన్నదో లెక్కే లేదు. రమ, రాజులు బావామరదళ్లు. చిన్నప్పట్నించి కలిసి! మెలిసి తిరిగారు. చనువెక్కువ. ఒకరంటే ఒకరికి ప్రాణం. వీరిద్దరి ఇళ్లూ ప్రక్క ప్రక్కనే. వీరిద్దరూ ఎంత చనువుగా ఉన్నా వీరికి పెద్దలు ఎవరూ ఏమీ అనుకోరు. ఎందుకంటే వీరిద్దరు భార్యాభర్తలు అని పెద్దలు చిన్నపుడే నిర్ణయించేశారు.

"బావా నాకూ నేర్పించవా?" అని రమ రాజుని మళ్ళీ అడిగింది.

"సమయం చూసి నేర్పుతా లేవే! అయినా ఏమిటేసి తొందర? ఇంట్లో ఎవరూ లేనపుడూ.






చేయించుకున్నాడు. ఆ మండలానికి అది చివరి తండా కావడం ఇన్స్పెక్షన్‌కి వచ్చే వాళ్లు కూడా తక్కువే.

పొలం పనులు చూసుకుని మాష్టారు మళ్ళీ స్కూలుకి వచ్చేసరికి టైము రెండు అయ్యింది.

పిల్లల్ని కాస్సేపు గదమాయించి...

తెచ్చుకున్న టిఫిన్ బాక్సు ఖాళీ చేసాడు. కూటికోసమే కోటి విద్యలన్నట్లు తిండి కోసమే ఇన్ని కష్టాలు.

ఎండలో తిరిగి వచ్చాడేమో! కడుపులో కాస్త పడేసరికి కళ్ళ మీదకి నిద్ర తూగుకుని వచ్చింది. కాస్సేపు నడుంవాల్చాలనిపించింది.

"ఓరేయ్! యాద్గిరి! ఆ 'భీక్యా' గానింటికి పోయి ఓ నులక మంచం తేరా!" ఆదేశించాడు. ఇక కూర్చోవడం తన వల్ల కాదన్నట్లుగా.

యాదగిరి మంచం వాల్చడంతో...

"ఓరేయ్! పిల్లలూ! నిన్నటి పాఠాలే చదవండిరా! డిక్టేషను చెబుతాను" చెప్పాడు పిల్లలతో స్కూలుప్రక్కనే ఉన్న చెట్టు నీడలో. నిద్రకు ఉపక్రమిస్తూ.

అప్పటి వరకూ సైలెంటుగా గప్‌చుప్‌గా ఉన్న పిల్లలు కాకరబీకరమంటూ అరుస్తూ పుస్తకాలు, పలకలు బయటకు తీసారు. యుద్ధానికి సామగ్రి సిద్ధం చేసినట్లు.

"నదువురి... నదువురి" చదవమన్నట్లు చెప్పాడు యాదగిరి.

మెలకువ వచ్చేసరికి 'మూడు' దాటింది.

టైము చూసుకున్నాడు. పిల్లలు ఇంకా ఇష్టంవచ్చినట్లు బందెల దొడ్డిలో మేకల్లా గోల చేస్తున్నారు.

"ఒరేయ్! పిల్లలూ! ఈ రోజుకి స్కూలు అయిపోతుంది. ఇక ఇళ్ళకు పొండి. రేపు నేను రాను... ఎల్లుండి ఆదివారం. ఎవరూ రాకండి. పోండి" అంటూ అందర్నీ పంపేసాడు తన సైకిలు తీసుకుంటూ.

మాష్టారి జీవితంలో ఓ జీతం రోజు డైరీలో ఓ పేజీ ఇలా గడిచింది.

- పి.ఎల్. మంగారత్నం

నన్ను పిలువు. ఇది తప్పక నీకు నేర్పుతాను. సరేనా" అన్నాడు రాజు నవ్వుతూ.

"అసలు అదేమిటో చెప్పవు? నేర్పుతా! నేర్పుతా! నని రోజూ నన్ను వూరిస్తావు బావా. అసలు నాకు నేర్పేదేమిటో చెప్పవా?" అని అడిగింది రమ.

"అదా... అది నేర్పితే నిజంగా నేర్చుకుంటావా? ఎవరికీ చెప్పకూడదు మరి! ఈ రహస్యం మనిద్దరిలో వుండాలి" అన్నాడు రాజు.

"చెప్పు బావా! ఎవరికీ చెప్పనులే!" అంది రమ గోముగా చూస్తూ!

"అది నేర్చుకుంటే! చాలా సరదాగా! హుషారుగా వుంటుంది. మనవంటికి మంచిది కూడా" అన్నాడు కాస్త చిలిపిగా!

** ** **

ఒకరోజు ఇంట్లో ఎవరూ లేని సమయం చూసి, పక్కింటి బావ రాజును పిల్చింది రమ. రాజు ఇదే మంచి సమయం అని పిల్లిలా ఇంట్లో దూరపడ్డాడు. ఆ ఇంట్లో వాళ్ళిద్దరు తప్ప ఇంకెవరూ లేరు.

"బావా! నాకూ నేర్పించవా?" అంది రమ రాజు ముఖంలోకి అదోలా చూస్తూ.

"మరి నేర్పుతాను గానీ! తలుపులు వేసిరా" అన్నాడు రాజు. రమ వెంటనే తలుపులు వేసి రాజు దగ్గరగా వచ్చి నిల్చుంది... రాజు అదోలా ఫోజు పెట్టి, కొంటెగా నవ్వి "రమా! మరి నేను చేసినట్లే నీవు చేయాలి సరేనా" అన్నాడు.

"సరే! బావా" అంది రమ అదేమిటో నేర్చుకోవాలనే ఉద్దేశ్యంతో.

రాజు, రమ చూస్తుండగానే షర్టు, బనీను, పాంటు విప్పాడు.

ఇపుడు రాజు ఒక్క కట్ డ్రాయరు మీదే వున్నాడు.

రమకు చూడగానే సిగ్గేసింది... అదోలా చూసి "ఏమిటీ బావా! నేనూ బట్టలన్నీ విప్పేయాలా" అంది అమాయకంగా.

"ఛ! వద్దు లేవే!! నీవు బట్టలు విప్పకపోయినా ఫరవాలేదులే" అన్నాడు.

"సరే! ఇక తొందరగా నేర్పు బావా... అమ్మానాన్నలు వస్తారు మరి" అంది రమ.

"అంత తొందరెందుకే! ఇదిగో అది నేర్పుతున్నా! అంటూ రాజు గోడకు శీర్షాసనం వేసి ఇదేనే రమ నేను నీకు నేర్పుతానన్నది. మరి నీవు ఇలా చేయి" అన్నాడు రాజు నవ్వుతూ రమతో.

"ఛీ పో... బావా ఇదేనా. నేనింకేమో ననుకున్నా" అంది రమ కిలకిలా నవ్వుతూ.

ఇంతలో బయట నుంచి తలుపులు బాదుతూన్న శబ్దం.

అంతే... రాజు వెనక నుంచి తుర్రుమన్నాడు.

ప్రవీణ్‌సుశ్రీ